యం.వి. కల్పన



# మరో మెట్టు పైకి....

"నే నమ్మను."

"అవును. నువ్వు నమ్మవు. నమ్మలేవు కూడా. కానీ. . కొన్ని నిజాలు నమ్మలేనివి గానే ఉంటాయ్. ఇదీ అంతే."

"అంటే. . .?" తీక్షణంగా చూశాడు బైరాగినాయుడు

"అంటే ఏముంది. నువ్వు నమ్మలేక పోతున్న విషయం నువ్వు నమ్మినా నమ్మకపోయినా నిజం." బైరాగినాయుడి తీక్షణపు చూపు నెదుర్కొన్నాడు కేశవరావ్.

"కేశీ." అరుసహ్తా కుర్చీలోంచి లేచి నిలబడ్డాడు బైరాగినాయుడు.

"ఎస్, వాట్?" బైరాగినాయుడి ఉద్రేకాన్ని గమనించికూడా గమనించనట్లే నెమ్మదిగా అడిగాడ కేశవరావ్.

"నువ్వు. . . నువ్వు. . . నిజమే చెబుతున్నావా?" బైరాగినాయుడి స్వరం హీనంగా ధ్వనించింది అతని లోని ఆవేశం నిద్దు మణిగినట్లు నశించినట్లు.

సిగ్గింపొంగుకీ, ఉద్రేకానికీ ఆట్టే తేడా లేదు.

"బైరాగీ! ప్లీజ్ సిడవున్."

బైరాగినాయుడు కూర్చున్నాడు.

తన కుర్చీని బైరాగినాయుడి కుర్చీకి దగ్గరగా జరిపి కూర్చుంటూ అన్నాడు కేశవరావ్. "నీతో అబద్ధం చెప్పాల్సిన అవసరం నాకు లేదు. పోనీ. . . ఏదో హాస్యాని కంటున్నా ననుకోవడానికైనా సందర్భం అలాంటిది కాదు."

"కేశీ," బైరాగినాయుడి కంఠం వణికింది. "అంటే. . . దుర్గ. . . దుర్గ. . ." వణికిన కంఠం పూడుకుపోయింది.

"అవును. దుర్గ నువ్వనుకుంటున్నంత నీతిగా బతకడం లేదు. ఆమె జీవితాన్నే మలుపు తిప్పాలని నువ్వనుకున్నావ్. కాదు. . . ఆశించావ్. అందు కెంతగానో శ్రమించావ్. లోకమంతా నిన్ను చూసి అపహసించినా లెక్క చెయ్యకుండా ముందుకే సాగావ్. కానీ. . ."

"స్టాపిట్ కేశీ. స్టాపిట్. నా కింకేం చెప్పొద్దు. చెప్పి నా వెర్రితనాన్ని నా కళ్ళముందే నాట్యమాడించొద్దు."

వాలిపోయిన తలని రెండు చేతుల మధ్య ఇరికించుకూర్చున్న బైరాగినాయుడి వేపు కొద్ది క్షణాల పాటు తదేక దీక్షగా చూసి. . . అడిగాడు కేశవరావ్: "బైరాగీ, బాధ పడుతున్నావా?"

బైరాగినాయుడు నవ్వాడు. ఆ నవ్వు నవ్వులా లేదు. ఉండుకున్నా అందులో జీవం లేదు. "లేదు

"కేశీ, లేదు. నే నేం బాధ పడ్డం లేదు." అడ్డంగా తలాడించాడు.

"డోంట్ బ్లఫ్. నువ్వు బాధ పడుతున్నావో లేదో నీ ముఖమే చెబుతోంది. . . బాధ పడు. తప్పు లేదు. కానీ, ఆ పడే బాధ దుర్గ కోసం మాత్రం కాకూడదు. కుక్క తోకకు కర్ర కట్టి దాన్ని తిన్నగా చెయ్యాలనుకున్న నీ ప్రయత్నం అవివేకమైందని అప్పట్లో గుర్తించనందుకు. . . ఇప్పుడు బాధ పడు."

"కేశీ." బాధగా అన్నాడు బైరాగివాయుడు.


# మీరు బలహీనంగా ఉన్నప్పుడు దగ్గు, జలుబు విడవకుండా పీడిస్తూనే ఉంటాయి.



## నియమానుసారంగా వాటర్ బరీస్ కాంపౌండ్ రెడ్ లేబుల్ తీసుకుంటే అది రోగనిరోధకశక్తిని పెంపొందిస్తూనే ఉపశమనాన్ని కూడ కలిగిస్తుంది.

- దీనిలో క్రియోసైట్, గైకాల్ ఉన్నందు వలన నిలిచే ఉపశమనం కలుగుతుంది.
- అంతేగాకుండా, చాలాకాలం రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు, దీనిలో అదనంగా ప్రత్యేకమైన టానిక్ పదార్థాలు ఎన్నో ఉన్నాయి.
- విడవకుండా పీడించే దగ్గు, తిరిగి తిరిగి వచ్చే జలుబును అరికడుతుంది.
- ఆరోగ్యాన్ని, బలాన్ని తిరిగి కలిగిస్తుంది.

దగ్గుకు, జలుబుకు అత్యంత నమ్మకమైన చికిత్స




వార్నర్ హిందుస్థాన్ వారి విశిష్ట ఉత్పాదన

**వాటర్‌బరీస్ కాంపౌండ్**
రెడ్-లేబుల్

WH 2043


తన మాటలకు బైరాగి వాయుడు ఆఫెండయ్యాడని గుర్తించికూడా నొచ్చుకోలేదు, సరికదా కనీసం అలాంటి ఫీలింగ్ నైనా బయటికి వెల్లడించ లేదు కేశవరావ్.

"అవును బైరాగీ! అగ్ని గుండంలో కణకణ లాడుతున్న నిప్పులల్లో, ఒక నిప్పు మీద జాలి పడి దానిపై చన్నీళ్ళు చిలకరించావ్, తాత్కాలికంగా అది చల్లబడితే చూసి మురిసిపోయావ్. అదేదో పెద్ద ఘనకార్యమనుకున్నావ్. అదెప్పటికీ అలాగే చల్లగా మిగిలిపోతుందనుకున్నావ్. కానీ..." "చుట్టూ ఉన్న అగ్నికణాలే దాన్ని మళ్ళీ దహించి వేశాయ్. అది మళ్ళీ కాలిపోవాలంభించింది. అంతేనా?" మెరుస్తున్న కళ్ళతో అడిగాడు బైరాగి వాయుడు.

అతని కళ్ళలో ఆ మెరుపెందుకో అర్థం కాలేదు కేశవరావుకి. "అవునంతే" అన్నాడు ఆ మెరుపుకి అర్థమేమిటో అవగాహన చేసుకోవడానికి ప్రయత్నిస్తూ.

బైరాగివాయుడు లేచి నిలబడ్డాడు. అతని ముఖం ఇందాకట్లా కళ తప్పిపోయి లేదు. తేటగా, ఒకింత ప్రశాంతంగా, కనీ, కనిపించని సంతోషం తాండవిస్తూ అప్పుడే మబ్బుల్లోంచి బయటి కొచ్చిన చంద్రునిలా ఉంది.

"దుర్గ ఇప్పు డెక్కడుంటూంది?" అడిగాడు బైరాగివాయుడు.

"ఏం వెళతావా?" హేళన ధ్వనించింది కేశవరావ్ కంఠంలో.

"అవును వెళ్దామనే అడిగాను."

"వెళ్ళు. కానీ ... దాని రేటు ఇపుడు పలిక్కాదు సుమా! నీ దయవల్ల చాలా పెరిగిపోయింది. అది ఇప్పుడు ఫామిలీ కేసు." ఎండ్రిన్‌లో ముంచి తీసిన బాకుతో బైరాగి వాయుణ్ణి పొడిచా ననుకున్నాడు కేశవరావ్. కానీ ... బైరాగి వాయుడేమాత్రం రియాక్టు కాలేదు. అలాగా. అయితే ఏ రిక్షా వాణ్ణడిగినా చెప్తారు. నే వెళ్ళొస్తా" నంటూ ఎక్కుపెట్టి వదిలిన బాణంలా వ్యదురన అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు.

"వోరి నీ సిగ్గు చితకా! —బైరాగి వాయుడు వెళ్ళిన వైపుకి చూస్తూ మనసులో అనుకున్నాడు కేశవరావ్.

* * *

"మీరా?!" ఆశ్చర్యం, భయం, ఆందోళన, ఆవేదన, కొద్దిగా ఆనందం .. కలగాపులగమై ధ్వనించాయి దుర్గ స్వరంలో.

"అవు న్నేనే" కటువుగా అన్నాడు బైరాగి వాయుడు.

దుర్గ తల భూమిలోకి క్రుంగిపోతుంది. "కూర్చోండి" మహాలిగినట్లుగా అంటోంది.

బైరాగి వాయుడు కూర్చోలేదు. నఖశిఖ పర్యంతం ఆమెను పరికించి చూస్తూ ఒకింతసేపు మౌనంగా ఉండిపోయి, తర్వాత తనే ఆ మౌనాన్ని భంగపరిచాడు — "నిన్ను మళ్ళీ ఈ విధంగానే చూస్తానని నేను కలలో కూడా అనుకోలేదు."

దుర్గ మాట్లాడలేదు.

"అపాత్రురాలివని తెలియక నీ జీవితాన్ని ఉద్ధ

...ంచడానికి వెర్రి ప్రయత్నం చేశాను. నువ్విలా కూలికి పోతున్నా నన్న జాలితో ... తీసుకెళ్ళాలని ఆశతో ... నీకు సాయపడ్డాను. కానీ ... నువ్వు మళ్ళీ ఆ వూబిలోనే పల్లె కట్టుకున్నావు. ఏది ఏమైనా లోనే ప్రవేశం సంపాదించావు. ఛీ!" మాటల ద్వారా వ్యక్త పరచిన ఏహ్యత చాల దనుకున్నాడేమో, కసితో బలంగా పేలుస్తూ అన్నాడు బైరాగినాయుడు.

దుర్గ ఏదో చెప్పబోయింది కానీ చెప్పలేకపోయింది. రెండు చేతులతోటి ముఖాన్ని కప్పుకొని, నిశ్శబ్దంగా రోదిస్తూ ఉండిపోయింది.

ఆ రోదన కోరి తెచ్చి పెట్టుకున్నది కాదని తెలిసేలా ఉంది! హృదయాన్ని కరిగించేసేలా లేక పోయినా, అందులో నిస్సహాయతలాంటిది ఉంది!

నిశ్చలంగా ఆ నిశ్శబ్ద రోదన నాలకిస్తూ, శిలలా నిలబడి పోయిన బైరాగినాయుడు మనసులో హఠాత్తుగా తనకి కేశవరావ్‌కూ మధ్య జరిగిన సంభాషణ మెదిలింది—

"... అగ్నిగుండంలో కణకణలాడుతున్న నిప్పుల్లో ఒక నిప్పు నిరాట జారింది, దానిపై పన్నీళ్ళు చిలకరించావ్. తాత్కాలికంగా అది చల్లబడితే చూసి మురిసిపోయావ్. ఏదేదో పెద్ద ఘనకార్యం చేసు కున్నావ్. ఎప్పటికీ అలాగే చల్లగా మిగిలిపోతుం దనుకున్నావ్. కానీ ..."

"చుట్టూ ఉన్న అగ్నికణాలే దాన్ని మళ్ళీ దహించి వేశాయ్. అది మళ్ళీ కాలిపోవా రంభించింది..."

బైరాగి నాయుడిలో చలనం పుట్టింది.

అతను మెల్లిగా దుర్గని సమీపించాడు.

"దుర్గా!" పిలిచాడు. ఆ పిలుపులో ఇందాకటి ఏహ్యత లేదు. కాఠిన్యమూ లేదు. ఆర్ద్రత... జాలి.

దుర్గ పలకలేదు.

ముఖం పైనుండి చేతుల్ని తప్పించి, దుర్గ తలని పైకెత్తాడు బైరాగినాయుడు.

ట్యూబ్‌లైట్ వెలుగులో ఆమె బుగ్గల మీది కన్నీటి ధారలు ముత్యాల పిల్లల్లా మెరిశాయి.

దుఃఖాలతో ఆ కన్నీటి ముత్యాల్లా అడిగాడు బైరాగినాయుడు. "దుర్గా! నువ్వెందుకు మళ్ళీ ఇలా తయారయ్యావ్? ఈ వూరికి కాపురం నీకంతగా నచ్చిందా?"

"... ..."

"బతకడానికి నీక అందమైన మార్గాన్ని చూపి వెళ్ళాను ... అది నీ కెందుకు నచ్చ లేదు.?"

"... .."

"మాట్లాడవేం దుర్గా? నేను కల్పించిన బతుకు తెరువు కంటే నీ కిది అనుకూలంగానూ, విశాలం గానూ తోచిందా?"

"... ..." దుర్గ వెక్కి వెక్కి ఏడిచింది.

ఏడిచి, ఏడ్చి ఎప్పటికో తెప్పరిల్లింది. తెప్పరిల్లాక చెప్పింది — ఏ పరిస్థితులు తనని మళ్ళీ ఆ మార్గాన్ని అనుసరించేలా చేశాయో.

సావధానంగా ఆమె చెప్పినదంతా ఆలకించాడు బైరాగినాయుడు.

అతని మనసులో మరోసారి తనకి కేశవరావుకూ మధ్య జరిగిన సంభాషణ మెదిలింది.

బైరాగినాయుడు మనసు భారమైంది.

"దుర్గా!" పిలిచాడు.

ఏమిటన్నట్లు చూసింది దుర్గ.

"నీ పునః పతనానికి కారకుడైన కేశవరావ్ నీ గురించి ఏమన్నాడో తెలుసా?"

"చెప్పండి."

తనకి కేశవరావ్‌కూ మధ్య జరిగిన సంభాషణంతా పూసగుచ్చినట్లు చెప్పాడు బైరాగి నాయుడు. చెప్పి, అన్నాడు: "నిజమే దుర్గా! నేను చేసింది ఘన కార్యమేం కాదు. కేశవరావ్ చెప్పింది అక్షరాలా నిజం! అగ్నిగుండంలో కణకణలాడుతున్న అనేక నిప్పుల్లో ఒక నిప్పులాంటి నీపై పన్నీళ్ళు చిలకరించి అక్కడే వదిలేశాను. నిన్నా అగ్నిగుండంలోంచి వేరు చేయనిదే నే నాశించిన ఫలితం లభించదని నా కప్పట్లో తోచ లేదు. నౌ ... ఐ కుడ్ రియలైజ్ మై మిస్టేక్. నా తప్పేమిటో ఇప్పుడు తెలిసొచ్చింది నాకు."

"అయితే మీరా తప్పును ఇప్పుడు సరిదిద్దు కోవాలనుకుంటున్నారా?"

బైరాగినాయుడు ఆశ్చర్యపోయాడు. "నీ ప్రశ్న."

ఏదో అనబోతున్న బైరాగి నాయుడికి అడ్డు తగిలింది దుర్గ — "నా ప్రశ్నని నా దురాశగా భావించకండి. వూరికినే అన్నా నంతే!"

దుర్గ వాలకంలో 'అలా ఎందుకన్నానా' అన్న పశ్చాత్తాపం గోచరించి, బైరాగినాయుడు చలించి పోయాడు.

"ఫర్వాలేదు దుర్గా! నువ్వూరికినే అన్నావో దురాశతో అన్నావో నా కనవసరం. నేను మాత్రం నా తప్పును సరిదిద్దుకోవాలనే అనుకుంటున్నాను.

ఆశ్చర్యపోవడం ఆ సారి దుర్గ వంతైంది.

"కారుణ్యగారూ!!"

* * *

కారుణ్య — బైరాగినాయుడి కలం పేరు.

బైరాగినాయుడో రచయిత.

దుర్గ కథ రాయక ముందు — రచయితగ అతనికి పెద్ద పేరుండేది కాదు. కాని,

దుర్గ కథ రాశాక — అది ఒక ప్రముఖ పత్రిక నిర్వహించిన నవలల పోటీలో ప్రథమ బహుమతిని పొంది సీరియల్‌గా ప్రచురింపబడ్డాక ... మంచి రచయితగా అతనికి గుర్తింపు వచ్చింది. అప్పట్నుండి అతని కలానికి తిరుగన్నది లేకుండా పోయింది.

దుర్గ కథ వ్రాయక ముందు, అతనికి ఆమెతో ప్రీవియస్ పరిచయం లేదు. కేవలం ఆమె కథ వ్రాయడానికే అత నామెతో పరిచయం చేసుకున్నాడు.

చితికిపోయిన బతుకు వెనుక కలాన్ని కన్నీటితో ముంచి వ్రాయదగ్గ కథేదో ఉండి తీరుతుందన్న అతని వూహ నిజమైంది. దుర్గ కథని గుండెల్ని పిండేసే విషాద కావ్యంగా అతను మలచ గలిగాడు.

మనసున్న మనిషి కాబట్టి, తన అమూల్య రచనకు ఆధారంగా వినియోగింపబడ్డ దుర్గపై అతను జాలి పడ్డాడు. దుర్గ కథ ద్వారా తనకు లభించిన కీర్తిని మాత్రం తనుంచుకొని, డబ్బుని ఆమెకే ఇచ్చివేశాడు. తద్వారా ఆమె జీవితం ఒక మలుపు తిరుగుతుందని అత నాశించాడు. ఆ ఆశతోనే ... ఆమె వర్తమాన జీవితానికి సమాధి కట్టించి, ఆమెతో చిన్న బట్టల కొట్టొకటి ప్రారంభింప జేశాడు. లోకం కాకులై పొడిచినా లెక్కచెయ్య కుండా ఆ కొట్టు నిర్వహణలో ఆమెకు సహకరించాడు.

ఆమె బతుకు బండి కొత్త పుంతలో సక్రమంగానే సాగుతూందన్న నమ్మకం అప్పుడప్పుడే చిక్కుతున్న తరుణంలో ... ఉద్యోగస్థుడు కావడం వల్ల బదిలీ రావడం వల్ల, అతనా వూరిని, ఆమెనూ విడిచిపెట్టి వెళ్ళిపోయాడు.

నాలుగేళ్ళ తర్వాత నేదో పనిబడి ఇప్పుడా వూరు కొచ్చి వాకబు చేస్తే — ఆమె మళ్ళీ ... ఆ వూబిలోనే !!!

ఆ వైకల్పిక చర్యకు ఆమె ఇచ్చిన సంజాయిషీ "మీరు నాకు అండగా ఉన్న రోజుల్లో మీతో పాటు నా ఇంటికి వచ్చేవాడు మీ ఫ్రెండు కేశవరావ్. గుర్తుందా? అతనూ ... అతనే నన్ను మళ్ళీ ఇలా మొదటికి తెచ్చాడు ...,"

ఎలా తెచ్చాడు? ఎలా తేగలిగాడు? — లన్న వివరాలన్నీ ఆమె ఇచ్చిన సంజాయిషీలోనే ఉన్నా, అవన్నీ సులభంగా వూహించుకోవడానికి వీలుగా ఒక విషయం చెబితే చాలు.

—కేశవరావ్‌కి, ఆ వూరి సబ్ ఇన్‌స్పెక్టర్‌కీ చుట్టరికముంది.

* * *

దుర్గ ముఖంలో కొట్టొచ్చినట్టు కనబడుతున్న ఆశ్చర్యాన్ని గమనించి ... అడిగాడు బైరాగినాయుడు: "ఏం దుర్గా! ఎందుకలా ఆశ్చర్యపోతున్నావ్?"

"... ..."

దుర్గ ఆశ్చర్యం లోంచి తేరుకోని దానిలా గుడ్లప్పగించి చూస్తూ ఉండిపోయింది.

బైరాగి నాయుడామె వేపు తేరిపార జూశాడు.

అతని మనసులో... ఏడాది క్రితం తల్లిని కోల్పోయిన తన బిడ్డ లిద్దరూ మెదిలారు.

అంతే, అతనో నిర్ణయాని కొచ్చాడు. ✱



స్తంభ శిల్పం

ఫోటో :— ఎస్. ఎన్. రావు ( మద్రాసు )